ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 275 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం జనవరి 14, 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# మేడారం జాతరపై ఉన్నత స్థాయి సమీక్ష

### కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

### రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ

### మేడారం జాతర ఏర్పాట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క




**హైదరాబాద్, జనవరి 13 (ప్రభాత ఉదయం)**

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో

..మిగతా 2లో




# తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు..

### తుది ఓటర్ల జాబితా ప్రకటించిన ఈసీ

**హైదరాబాద్, జనవరి 13 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం.

నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు.

రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

# ఘనంగా అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభం



**హైదరాబాద్, జనవరి 13 (ప్రభాత ఉదయం)**

సంక్రాంతి పండగ సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన 7వ అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. ఇవాళ్టి నుంచి ఈనెల 15 వరకు నిర్వహించే ఫెస్టివల్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ మిఠాయిలు, తెలంగాణ పిండి వంటలతో కూడిన 60 స్టాళ్లు అందుబాటులో ఉన్నాయి. 120 హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్, 15 రాష్ట్రాల నుంచి 55 దేశవాళీ కైట్ క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు. ఫెస్టివల్‌లో వీక్షకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ఈనెల 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ జరగనుంది.





# మహిళా టెకీ మృతి.. కేసులో మలుపు

### లైంగిక వాంఛ తీర్చలేదని హత్య..

### నిందితుడు కర్నల్ కురై; మృతురాలు షర్మిల కుశాలప్ప

**బెంగళూరు, జనవరి 13 (ప్రభాత ఉదయం)**

చిరుప్రాయంలోనే ఆ యువకుడి ఆలోచనలు అదుపు తప్పాయి. పక్కింటి యువతిని ఆరాధించి, ప్రేమించి, ఆమె ఒంటరిగా ఉన్నవేళ వయస్సుకు మించిన కోర్కెలతో అఘాయిత్యానికి తెగించాడు. ఆమె ప్రతిఘటించడంతో చివరకు హత్య చేసి, ఆధారాలు చెరిపేసేందుకు ఇంటికే మంటపెట్టాడు. ఆమె అగ్ని ప్రమాదంలో మరణించినట్లుగా తొలుత భావించినప్పటికీ..

..మిగతా 2లో



# 'వీబీ జీరామ్ జీ'తో ఆదాయం రెట్టింపు

### కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జనవరి 13 (ప్రభాత ఉదయం)**

'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. "ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ.17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తెలంగాణలో ఈ పథకం అమలుకు అదనంగా రూ.340 కోట్లు ఇవ్వబోతున్నాం. రైతులకు న్యాయం చేసేలా దీన్ని తీసుకొచ్చాం. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవు. దీంతో కూలీలు అందుబాటులో ఉంటారు" అని తెలిపారు.

# మేడారంలో కేబినేట్ భేటీ



**హైదరాబాద్, జనవరి 13 (ప్రభాత ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని

వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సిఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉ ంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు

..మిగతా 2లో




### ఆరెస్సెస్ ప్రతినిధులతో సమావేశమైన

# కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా బృందం

### ఢిల్లీలోనిప్రేరణ బ్లాక్‌లోని ఆరెస్సెస్ సభ్యులతో సమావేశం

### ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ అన్న చైనా బృందం

**న్యూఢిల్లీ, జనవరి 13 (ప్రభాత ఉదయం)**

చైనా బృందం నేడు ఆరెస్సెస్ ప్రతినిధులతో సమావేశమైంది. నిన్న బీజేపీ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన చైనా బృందం... ఇవాళ ఢిల్లీలోని ప్రేరణ బ్లాక్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులతో భేటీ

..మిగతా 2లో

# మేడారం జాతరపై ఉన్నత స్థాయి సమీక్ష



**మొదటి పేజీ తరువాయి...**

జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.

## మహిళా టెకీ మృతి..
# కేసులో మలుపు

**మొదటి పేజీ తరువాయి...**

పోస్టుమార్టం నివేదిక, సాంకేతిక ఆధారాలతో యువకుడి పాత్ర బయటపడింది.

బెంగళూరులో జరిగిన ఈ దారుణంపై పోలీసుల కథనం.. కర్ణాటకలోని మంగళూరుకు చెందిన షర్మిల కుశాలప్ప (34) బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఇంజినీర్‌గా పని చేసేవారు. రామ్మూర్తినగర ఠాణా పరిధి సుబ్రహ్మణ్య లేఅవుట్‌లోని ఓ ఫ్లాట్‌లో తన స్నేహితుడితో కలిసి ఉండేవారు. ఈనెల 3న షర్మిల ఒంటరిగా ఉన్నవేళ ఫ్లాట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగగా, ఆమె మరణించినట్లు ఫిర్యాదు అందింది. పోలీసులూ ఆ కోణంలోనే దర్యాప్తు చేపట్టారు. అయితే, ఇది సాధారణ మరణం కాదని ఫోరెన్సిక్ నివేదికలో తేలింది. ఆమె శరీరానికి నిప్పు అంటుకోకముందే చేతిపై గాయాలయ్యాయని, ఆపై ఊపిరాడక చనిపోయినట్లు వైద్యులు తేల్చారు. దీంతో పోలీసులు అక్కడి సీసీ కెమెరాల ఫుటేజ్‌లు సేకరించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు.

**ఆధారాల్లేకుండా ఇంటికే మంటలు**

షర్మిల, ఆమె మిత్రుడు ఉండే ఫ్లాట్ పక్కనే కొడగు జిల్లా విరాజ్‌పేటెకు చెందిన ఇంటర్ సెకండియర్ విద్యార్థి కర్నల్ కురై (18) తల్లితో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 3న షర్మిల స్నేహితుడు ఇంట్లో లేని సమయంలో కురై ఆమె ఉండే గదిలోకి కిటికీలోంచి దూరాడు. లైంగిక కోర్కె తీర్చాలని ఒత్తిడి తేవడంతో షర్మిల గట్టిగా అరుస్తూ తోసివేశారు. కోపం పట్టలేని ఆ యువకుడు.. వంటగదిలోని కత్తితో ఆమెపై దాడి చేశాడు. ఆమె పరుపుపై పడిపోగా, మరోసారి కొట్టాడు. అరవొద్దంటూ నోటిని దిండుతో గట్టిగా మూయడంతో షర్మిల ఊపిరాడక చనిపోయారు.

ఆపై సాక్ష్యాలను నాశనం చేసేందుకు రక్తపు మరకలున్న ఆమె దుస్తుల్ని తీసి, అదే గదిలో నిప్పంటించి కాల్చేశాడు. మంటలు వ్యాపించడంతో అక్కడి నుంచి పారిపోయేందుకు మళ్లీ కిటికీలోంచి దూకేశాడు. ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి ఆమె మరణించిందని, సహజ మరణంగా చూపేందుకు ఇలా చేసినట్లు నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించాడు. షర్మిల సెల్‌ఫోన్‌లోని వివరాలు ఈ కేసు దర్యాప్తునకు ఉపకరించాయి. మృతురాలి స్నేహితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మేడారంలో కేబినేట్ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.




## ధరూర్ ఎస్ఐను మర్యాద పూర్వకంగా కలిసిన మండల నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి13(ప్రభాత ఉదయం)**

ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ నందీకర్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం ధరూర్ మండల నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. నూతన ఎస్ఐకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐ ని కలిసి వారిలో కోతులగిద్ద గ్రామ సర్పంచ్ గోవిందమ్మ,రంగన్న నాయకులు శ్రీనివాస్ రావు రంగస్వామి, తిమ్మప్ప, నర్సింహులు , చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## ఆరెస్సెస్ ప్రతినిధులతో సమావేశమైన
# కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా బృందం

**మొదటి పేజీ తరువాయి...**

అయింది. షక్సాగామ్ లోయపై చైనా, భారత్ మధ్య వాగ్యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జాతీయ భద్రతాంశాల్లో చైనాతో ఇలాంటి సంప్రదింపులు సరికాదని పేర్కొంది.

ఆరెస్సెస్ వర్గాల ప్రకారం, చైనా ప్రతినిధి బృందం ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలేను కలిసింది. ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ అని తెలిపాయి. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) విజ్ఞప్తి మేరకు గంటసేపు సమావేశమైనట్లు వెల్లడించాయి.

“ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమే. ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ పర్యటనలో ఉన్నందున హాజరు కాలేదు. చైనా ప్రతినిధి బృందం దత్తాత్రేయ హోసబలేను కలిసింది. ఈ సమావేశానికి నిర్దిష్ట అజెండా ఏమీ లేదు“ అని ఆరెస్సెస్ ప్రతినిధులు తెలిపారు. గత సంవత్సరం ఆగస్టులో ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించారు. అయితే, పాకిస్థాన్, టర్కీ, చైనా దేశాల ప్రతినిధులను మాత్రం ఆహ్వానించలేదు.

# సిఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

**ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు**

**రెండు ఘటనలపై సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు**

**నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు సిట్ బాధ్యతలు**

**హైదరాబాద్, జనవరి 13 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫోటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు.

## ‘ప్రజా బాట‘ కార్యక్రమాన్ని ప్రారంభించిన
# సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 13(ప్రభాత ఉదయం):**

జిల్లా లోని దేవరుప్పుల మండలకేంద్రం లోని కొత్తవాడ కాలనీలో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘ప్రజా బాట‘ కార్యక్రమాన్ని దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా పెద్ది కృష్ణ మూర్తి మాట్లాడుతూ మీ గ్రామాలలో ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా, ఇంట్లో గాని వ్యవసాయ బావుల వద్ద గాని విద్యుత్ మీటర్లలో ఏమైనా సమస్యలున్నా విద్యుత్ నిర్వాహకులకు తెలుపాలని, ఎస్సి, ఎస్టీలకు విద్యుత్ వినియోగం లేకుంటే వారికి ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు ఇస్తారని, ప్రజలకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ ను అందించేందుకు సిఎం రేవంత్ సర్కార్ కృషి చేస్తుందని, అలాగే విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడి, అనిల్ కుమార్, ఏఈ, నరసింహారెడ్డి, లైన్ మెన్ నర్సయ్య, వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, గోడిశాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ,మండల యూత్ ఉపాధ్యక్షులు ఉప్పుల సాయి ప్రకాష్, ఉప్పుల అనిల్, విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయించిన, కొన్న కఠిన చర్యలు

**రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్**

**రాజేంద్రనగర్, జనవరి 13 (ప్రభాత ఉదయం) :**

తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర్ లో యువకులకుగాలిపటాల పంపిణీ నిర్వహించారు.. గుట్టు చప్పుడు కాకుండా పలుచోట్ల చైనా మాంజా విక్రయిస్తున్నారని, దానివల్ల మనుషులకు జీవరాసులకు ప్రాణాపాయ స్థితి కలుగుతుందని అన్నారు..చైనా మాంజా ఒక మారుణ ఆయుధం అన్నారు ద్విచక్ర వాహనదారులకు గొంతులు తెగుతున్నాయి, పాదాచారులు నడుచుకుంటూ వెళుతున్న సమయంలో కాళ్లకు చిక్కుకొని కింద పడుతున్నారు... గాయాల పాలవుతున్నా రన్నారు. యువకులు కుటుంబ సమేతంగా సంతోషంగా పండగ నిర్వహించుకోవాలి అని అన్నారు. కార్యక్రమంలో ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.




చిన్నారులకు గాలి పటాలను పంపిణీ చేస్తున్న రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్, తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ

# రాజేంద్రనగర్ డివిజన్ భారతీయ జనతా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




ముగ్గుల పోటీల సందర్భంగా మాట్లాడుతున్న బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి , వై శ్రీధర్, డాక్టర్ ఎస్ అమరేందర్, మేకల వనితా దామోదర్ రెడ్డి లు   బహుమతుల ప్రదానం

**రాజేంద్రనగర్, జనవరి 13 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు డివిజన్ అధ్యక్షురాలు గడిల పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి , రామయ్య క్లినిక్ అధినేత డాక్టర్ అమరేందర్, గోల్కొండ గోషమహల్ జిల్లా ఇన్చార్జి వై శ్రీధర్ పాల్గొని బహుమతి ప్రధానం చేసారు . 100 మంది మహిళలు, చిన్నారులు, విద్యార్థినిలు ముగ్గుల పోటీల లో పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులతో గొబ్బెమ్మలతో చుక్కల ముగ్గులు రథాల ముగ్గులు పండుగకు సంబంధించినటువంటి సంక్రాంతి ప్రత్యేక ముగ్గులను వేసి సాంప్రదాయాన్ని ధర్మాన్ని కాపాడే విధంగా ముగ్గులు వేశారు . మొదటి బహుమతి అనిత, రెండవ బహుమతి పల్లవి , మూడవ బహుమతి అమూల్య, నాలుగవ బహుమతి సరిత, ఐదవ బహుమతి సునీత, ఆరవ బహుమతి సాయి సరిత, 7వ బహుమతి కె కవిత, ఎనిమిదవ బహుమతి ఇందిర లావణ్య , 9వ బహుమతి శాలిని, 10వ బహుమతి కృష్ణవేణి లు గెలుచుకున్నారు. వీరికి డాక్టర్ శిల్పా రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షులు జి బాబురావు , రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనితా రెడ్డి, ఎస్సీ మూర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు రవీందర్ , బీసీ మోర్చా కార్యదర్శి అనురాధ , డివిజన్ బిజెపి ఉపాధ్యక్షురాలు సరిత రెడ్డి , కార్యదర్శి కవిత, అంబికా, పెంటయ్య, వై .హరగోపాల్, జ్యోతి, తృప్తి , సతీష్, దయాకర్, శ్రీకాంత్ , బి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి వరం

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,జనవరి13(ప్రభాత ఉదయం)**



పేదలు సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి వరం లాంటిదని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ సూచించారు.అర్హులైన ప్రజలకు తన వంతుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఆయనవివరించారు. మంగళ వారం ఎమ్మెల్యే ఆయన నివాసం వద్ద కాటేదాన్ శాంతినగర్ కు చెందిన లాల్ ముత్వద్ కుమారుడు సాకేత్ లాలుకు కోఠి ఈఎన్టీ హాస్పిటల్ వారు పరికరం అమర్చడానికి సీఎం రిలీఫ్ కింద మంజూరైన రూ. 7లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే స్వయంగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు వెనుకాడటం లేదన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాలకు తప్పకుండా ప్రభుత్వం నుంచి అందేలా చూడటం జరుగుతుందని వివరించారు.తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ,కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న పేదల కోసం ప్రభుత్వం ఈ ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు.నియోజకవర్గ ప్రజల ఆరోగ్యంపై తమకు ప్రత్యేక శ్రద్ధ ఉందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే సిఫార్సుతో ఈ భారీ మొత్తంలో ఎల్ఓసి మంజూరు కావడం పట్ల లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలను కింది స్థాయి నాయకుల నుంచి తెలుసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా సంక్షేమ కార్యక్రమాలను సైతం పేదలకు చేరువ చేస్తానని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది,స్థానిక నాయకులు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

### బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు..




**రాజేంద్రనగర్,జనవరి(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిమైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరయ్యారు.ముగ్గుల పోటీలు సందర్భంగా మన సంప్రదాయాలను గౌరవిస్తూ,మహిళలు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు.మన సంస్కృతిని కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందించాల్సి అవసరం ఎంతైన ఉందన్నారు.నేటి కాలంలో మన దేశసంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి..ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికి కార్తీక్ రెడ్డి బహుమతులు అందచేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,నోముల రాముయాదవ్ , బండ రాజేష్ యాదవ్,కే.లక్ష్మి,సరిత,భూదేవిరెడ్డి,సుగుణమ్మ,లక్ష్మిప్రసన్న, పుష్ప,లలిత,మైసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సామ ఇంద్రపాల్ రెడ్డి

# ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌ను విమర్శించడం తగదు

## సామ ఇంద్రపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, జనవరి 13 (ప్రభాత ఉదయం) :**

ఒక మున్సిపల్ కార్పొరేటర్ హోదాలో ఉన్న వ్యక్తి(తోకల శ్రీనివాస్ రెడ్డి), నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పూర్తిగా ఖండనీయం అని కాంగ్రెస్ నాయకులు సామ ఇంద్ర పాల్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రతినిధులు తమ స్థాయి, భాష, సంస్కారాన్ని గుర్తుంచుకుని మాట్లాడాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని నాలుగు సార్లు గెలిపించిన ప్రజల తీర్పు, ఆ నాయకుడిపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం అన్నారు . ప్రజల మద్దతు లేకుండా ఎవరూ పదవుల్లో నిలబడలేరు అనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ పరిపక్వతకు నిదర్శనం కాదన్నారు. విమర్శించే ముందు. ముందు ఆత్మవిమర్శ చేసుకోవడం అవసరం అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాసనసభలోనూ, ప్రభుత్వ స్థాయిలోనూ నిరంతరం పోరాటం చేసిన విషయం ప్రజలందరికీ తెలుసు అన్నారు . ప్రజలు పదే పదే ఆయన్నే ఎన్నుకోవడం ఆయన పనితీరుపై ఉన్న నమ్మకానికి నిదర్శనం అని గుర్తు చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్‌లో విలీనం చేస్తారన్న అంశంపై ఎలాంటి అధికారిక జీవో రాకముందే, మొదటిగా రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపిన నాయకుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అని గుర్తు చేశారు. . ప్రజల హక్కుల కోసం ఆయన పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు.లేని జీవోల గురించి, ఆధారంలేని లీకుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడం బాధ్యతారాహిత్యానికి ఉదాహరణ అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు అధికారికంగా వెలువడిన తరువాత మాత్రమే స్పందించాలని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అన్నారు . రంగారెడ్డి జిల్లా నాయకులు సమిష్టిగా ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం ఇవ్వగా, సీఎం కూడా ప్రజలకు అన్యాయం జరగనివ్వనని స్పష్టంగా తెలిపారన్నారు. ప్రజా ప్రతినిధులు ఎవరి మెప్పుకోసం కాకుండా ప్రజల సమస్యల పరిష్కారానికే పని చేయాలన్నారు . ఐదేళ్లకు ఒకసారి మాత్రమే కనిపించే నాయకత్వం ప్రజలకు ఉపయోగపడదని గుర్తించాలన్నారు. మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సరికాదన్నారు. అన్ని మతాలను గౌరవించడం భారతదేశ సంప్రదాయం. మతపరమైన వ్యాఖ్యలతో సమాజంలో విభేదాలు సృష్టించడం బాధ్యతాయుత రాజకీయానికి విరుద్ధం అన్నారు. సంబంధిత కార్పొరేటర్ తన వ్యాఖ్యలపై పునరాలోచన చేసి, భవిష్యత్తులో బాధ్యతాయుతంగా, గౌరవప్రదంగా మాట్లాడాలని సూచిస్తున్నామన్నారు. లేకపోతే ప్రజలు తగిన రీతిలో స్పందించే పరిస్థితి వస్తుందని తెలిపారు.



స్వాధీనం చేసుకున్న చైనా మంజా

# చైనా మంజా స్వాదీనం


**రాజేంద్రనగర్, జనవరి 13 (ప్రభాత ఉదయం) :**

కిస్మత్‌పూర్, హైదర్ గూడ ప్రాంతాలలో చైనా మాంజా విక్రయిస్తున్న జీతారాం , జి,శివ, అనిల్, జగదీష్ చౌదరి, లను రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్ ల ఆధ్వర్యంలో మంగళవారం అరెస్ట్ చేశారు. వారి నుంచి 21 మాంజ చెరాకులను స్వాదీనం చేసుకున్నారు.

# మణికంఠహిల్స్ అయ్యప్పస్వామి దేవాలయంలో కార్యక్రమానికి హాజరుకావాలని అయ్యప్ప సేవా సమితి సభ్యుల పిలుపు..

## నేడు అయ్యప్ప స్వామికి విశేష నెయ్యాభిషేకం..

**రాజేంద్రనగర్,జనవరి13(ప్రభాత ఉదయం)**



అయ్యప్పస్వామి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ కాటేదాన్ టీఎన్జీవోఎస్ కాలనీ మణికంఠ హిల్స్ అయ్యప్ప స్వామి దేవాలయం శ్రీఅయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్ప స్వామి విశేష నెయ్యాభిషేకం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ మేరకు మంగళవారం సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ...శ్రీఅయ్యప్ప స్వామి విశేష నెయ్యాభిషేకాన్ని బుధవారం సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. బుధవారం మకరజ్యోతిని పురస్కరించుకొని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం 5.30 గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు కార్యక్రమం ఉండనుందని,భక్తులు తగిన నెయ్యి తెచ్చుకోవాలని సూచించారు. అంతేకాకుండా సాయంత్రం 6 గంటలకు జ్యోతి దర్శనం,రాత్రి 8గంటలకు పుష్పాభిషేకం,భస్మాభిషేకం నిర్వహించడం జరుగుతుందని వివరించారు.ఈ మేరకు అయ్యప్ప స్వాములు,భక్తులు అందరూ స్వామి వారి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సేవా సమితి సభ్యులు సూచించారు.మరిన్ని వివరాలకు 8008114409, 9391018367, 9391001243, 9399946007లలో సంప్రదించాలని సూచించారు.

# 6.6 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆర్‌యుబి పనులకు శ్రీకారం చుట్టిన ఎంపీ.. ఎమ్మెల్యే

**మల్కాజిగిరి, జనవరి 13 (ప్రభాత ఉదయం)**



రూ.6.6 కోట్లతో ఆర్ యు బి బ్రిడ్జి నెం.739 అదనపు వెంట్ పనులకు ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.మల్కాజ్‌గిరి అభివృద్ధిలో మరో కీలక అడుగు ఉ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో అల్వాల్ నుండి బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ మధ్య గల జనప్రియ అపార్ట్మెంట్స్ సమీపంలో బ్రిడ్జి నెం.739 అదనపు వెంట్ నిర్మాణ పనులకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి , మల్కాజ్‌గిరి లోక్‌సభ ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు సంతోష్ కుమార్ వర్మ, శ్రీధర్, (జనరల్) ఉదయ్ నాథ్, అనిరుద్ పామర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూమల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని రైల్వే చక్రబంధం నుండి విముక్తి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ శంకుస్థాపన ఒక శుభపరిణామమని పేర్కొన్నారు. రైల్వే ఆర్ యు బి ప్రాజెక్టుల సాధన కోసం రైల్వే ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించి, అధికారులతో సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన ఎన్‌ఓసి లు తీసుకువచ్చి టెండర్ ప్రక్రియ పూర్తి చేయించామని తెలిపారు. నేడు పనులు ప్రారంభించడమే ఇందుకు నిదర్శనమన్నారు.రాబోయే మూడేళ్లలో అన్ని రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసి, లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. త్వరలోనే వాజ్‌పేయి నగర్, గౌతమ్ నగర్ లకూ శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి ప్రాజెక్టులోనూ ఇండ్లు, ఇతర ప్రాపర్టీలకు నష్టం కలగకుండా సరైన అలైన్మెంట్లతో పనులు చేపడతామని, దీనికి రైల్వే అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.ఇటీవల రైల్వే శాఖ సహకారంతో భూదేవి నగర్‌లో ప్రజలకు ఇబ్బంది లేకుండా రైల్వే గేట్ ఏర్పాటు, ఆర్.కె. నగర్ రైల్వే స్టేషన్‌కు పేరు ఖరారు, కొత్తబస్తీ వద్ద రైల్వే అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ మంజూరు వంటి అనేక అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని వివరించారు.గౌతమ్ నగర్ వద్ద సుమారు రూ.10 కోట్లతో విద్యుత్, జలమండలి పనులు , నష్టపరిహారం చెల్లించేలా అధికారులతో మాట్లాడి ముందుకు తీసుకెళ్లినట్లు చెప్పారు.అలాగే ఆర్.కె. పురం ఆర్ యు బిను సుమారు రూ.210 కోట్లతో రీఅలైన్మెంట్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ప్రతిపాదించామని, పల్లవి విల్లా అపార్ట్మెంట్‌కు నష్టం లేకుండా, ఆర్మీ డిఫెన్స్ ల్యాండ్‌లో నివసిస్తున్న పేద ప్రజలకు 16 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఏఓసిఅదనపు రోడ్ల నిర్మాణం కోసం జిహెచ్‌ఎంసి అధికారులతో చర్చలు జరిపామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.గౌతమ్ నగర్ డివిజన్‌లో రూ.15 కోట్లతో 5 ఎమ్ ఎల్ డి వాటర్ రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.రైల్వే అధికారులు ప్రోటోకాల్ పాటిస్తూ తెలంగాణ ప్రైడ్‌ను గౌరవించాలని, ఇనాగ్రేషన్ బ్యాక్‌డ్రాప్‌లో గౌరవ ప్రధానమంత్రి ఫోటోతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో ఉంచాలని, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్లకు తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు.ఈటల రాజేందర్ తనకు తండ్రి సమానులని, వారిని ఎల్లప్పుడూ గౌరవిస్తానని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, మల్కాజ్‌గిరి అభివృద్ధే లక్ష్యంగా అందరం కలిసి ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంత్ రావు, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, నెమురి శ్రీధర్ గౌడ్, మేకల రాము యాదవ్, లక్ష్మణ్ యాదవ్, శోభన్ బాబు, శ్రీనివాసులు, వంశీ ముదిరాజ్, హేమంత్ పటేల్, జె.కే. సాయి కృష్ణ గౌడ్, శివ గౌడ్, సంపత్ యాదవ్, అలాగే శోభా రాణి, ఉష శ్రీ, సులోచన, హరిత, సరిత తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు , స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పండుగ పూట పస్తులేనా ప్రభుత్వానికి పట్టింపు లేదా

**వివిధ శాఖల లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 13(ప్రభాత ఉదయం):**

జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు అందక సంక్రాతి పండుగ పూట సైతం పస్తులు ఉండాల్సిందేనని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో రాపర్తి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నేరుగా ప్రభుత్వమే వేతనాలు అందిస్తుందని కాంట్రాక్టు అనే మధ్య దలారి వ్యవస్థను రద్దు చేస్తామని వాగ్దానం చేసి మాట నిలబెట్టుకోలేదని దీంతో నెలల తరబడి ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రెగ్యులర్గా అందడం లేదన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి వారి పేర్లను ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో పాటు పది నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని మల్టీ పర్పస్ వర్కర్ల కు రెండు నెలల నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నూతన మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందికి గత ఆరు నెలల నుండి బడ్జెట్ మంజూరు కాలేదని, కారణంతో వేతనాలు చెల్లించలేదన్నారు ఎంసీహెచ్ చంపకిల్స్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెండు నెలల నుండి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని ఇదే మాదిరిగా వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సైతం రెగ్యులర్గా వేతనాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని




తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరి వేతనాలను పెంచకపోగా రెగ్యులర్గా వేతనాలు సైతం చెల్లించలేని దుస్థితిలో ఉందన్నారు.పర్మినెంట్ ఉద్యోగుల కంటే ఎక్కువ శ్రమ చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించాలని వీరికి పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టర్ల దోపిడీ లేకుండా నేరుగా ప్రభుత్వమే వేతనాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. సంక్రాంతి పండుగ సంతోషంగా ఈ ఉద్యోగులు జరుపుకోవాలని ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పండుగా సందర్భంగా పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. లేనిపక్షంలో పెండింగ్ వేతనాల సమస్య పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# విద్యనే భవిష్యత్తు తరాలకు బాట చూపుతోంది: లక్ష్మారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఏఎస్ రావు నగర్ డివిజన్ ) జనవరి 13 ( ప్రభాత ఉదయం)**

విద్యనే భవిష్యత్తు తరాలకు బాట చూపుతోందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి 17 మంది విద్యార్థులకు దాదాపు 7 లక్ష రూపాయల చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యనే భవిష్యత్తు తరాలకు బాట చూపుతోందని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన ప్రతిభావంతమైన విద్యార్థులకు బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుంది అని చెప్పారు.వైద్య విద్య అభ్యసిస్తూ భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఎంబిబిఎస్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రూ, 8 లక్షల 89వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

## ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట, జనవరి 13 (ప్రభాత ఉదయం)**

దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట టౌన్ కు చెందిన పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.కొత్తకోట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 18 మంది లబ్ధిదారులకు, 8 లక్షల 98 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ఆరోగ్యం పట్ల భరోసా కల్పిస్తుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదలకు సహాయపడుతుందని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

## నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ డివిజన్ ) జనవరి 13 ( ప్రభాత ఉదయం)**

ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నది రేవంత్ రెడ్డి సర్కారేనని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గంలో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులు లక్షా కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి లబ్ధిదారులను కలిసి వారికి సంక్రాంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గృహజ్యోతి లబ్ధిదారులకు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి పథకాల రూపంలో అమలు చేస్తున్నారని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం కింద లక్ష కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు.ఉప్పల్ డివిజన్ లోని ఇందిరానగర్, కురుమ నగర్ ల లో రజిత పరమేశ్వర్ రెడ్డి డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గృహ జ్యోతి పత్రాలను లబ్ధిదారులకు అందించామన్నారు. అర్హులై ఉండి నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించిన పేద, మధ్య తరగతి ప్రజలకు జీరో బిల్లు కింద ఉచితంగానే



విద్యుత్ సరఫరా చేస్తున్నారని చెప్పారు. ఇదే తరహాలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ నిఖిల్ రెడ్డి, ఉప్పల్ ఏఈ సత్యనారాయణ రెడ్డి, పీర్జాదిగూడ , లైన్మెన్ కిషన్ నాయక్, మురళి, డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఈగ ఆంజనేయులు, లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, తోకటరాజు, సిడి వెంకటేష్, ప్రేమ్, అలుగుల, అనిల్, దుర్గం నవీన్ యాదవ్, గంజాయి నర్సింగరావు, ఏసూరు మహేందర్, గోవింద్ కుమార్, రంగుల శేఖర్, బజార్ నవీన్ గౌడ్, డప్పు రాజు, తోకాట రాహుల్ , డప్పు రాహుల్, మండల నాగరాజు, మస్కపుతేజ్, డప్పు నందు, గుండె వెంకటేష్, నాగోల్ నవీన్, పి రామ్ చందర్, ముద్దం సుధాకర్ రెడ్డి, రమేష్ యాదవ్, టీ విజయ సింగ్ , పి మహేందర్ , మహేష్ గౌడ్ , జి కొమురయ్య , వినోద్, ఎస్ రామస్వామి సత్యనారాయణ, చారి తో పాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాను రద్దు చేయడం జరగదు

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాజీ శాసనసభ్యులు జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 13(ప్రభాత ఉదయం):**



జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం మాట్లాడుతూ జనగామ జిల్లాను ప్రభుత్వం రద్దు చేస్తున్నారని ప్రచారం చేశారు., ఈ వాక్యాలను తీవ్రంగా ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తన ప్రకటన లో 10 సంవత్సరాలు అధికార పార్టీలో ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి సహకారం అందించకపోగా, ప్రభుత్వంలో ఎలాంటి ప్రతిపాదన లేనప్పటికీ జనగామ జిల్లా మారుతుందని ఎమ్మెల్యే పల్లా చేస్తున్నా అబద్ధపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తుమని, రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని, జిల్లా పోతుందని ప్రభుత్వంలో ఎలాంటి ప్రతిపాదన లేదు కాబట్టి జనగామ జిల్లా పోయే ప్రసక్తి లేదని, గత ప్రభుత్వం జనగామ జిల్లాను ఇచ్చే విషయంలో ముందుకు రానందున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి, సిపిఐ, సిపిఎం నాయకులు కలిసి ఉద్యమం చేస్తే ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులపై అనేక కేసులు పెట్టారన్నారు. నాపై రెండు కేసులు, దాదాపు 43 మంది ఉద్యమ నాయకులపై అనేక కేసులు పెట్టి జైలు పాలు చేసారని, మీరు ఆనాడు ఎమ్మెల్సీగా ఉన్నందున మీ దగ్గరికి మేమంతా వచ్చి జనగామ జిల్లాకు సీఎంతో మాట్లాడి జిల్లా ఇప్పించమని కోరితే "మీరు ఎగతాళిగా మాట్లాడి జనగామ జిల్లా ఎలా వస్తుంది జిల్లా అవసరం ఏముంది ఇది సాధ్యం కాని విషయం అని మమ్మల్ని అవమానపరచి పంపారన్నారు. మా ఉద్యమ ఉధృతికి తట్టుకోలేక జనగామ కంటే చిన్నదైన సిరిసిల్లకు జిల్లా ఇచ్చారు కాబట్టి విధిలేక జిల్లాను ముఖ్యమంత్రి ప్రకటించారు. అధికార పార్టీలో ఉండి అవసరమైనప్పుడు జిల్లా కొరకు సహకరించని మీరు ఈరోజు జిల్లా విషయంలో ఎలాంటి ప్రతిపాదనలు లేనప్పటికీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలను కన్ఫ్యూజ్ చేసి ఓట్లు దండుకోవాలననె, దురుద్దేశంతో మీరు మాట్లాడుతున్నారు. ఎలాగో తెలంగాణ ఉద్యమంలో మీరు పాల్గొనలేదు, అలాగనే జనగామ జిల్లా ఏర్పాటు ఉద్యమంలో పాల్గొనలేదు, ఈరోజు ఇక్కడ ప్రజలు శాంతిగా ఉంటే అల్లకల్లోలం సృష్టించడం కొరకు అబద్ధపు మాటలు మాట్లాడుతూ, స్థానిక కాంగ్రెస్, ఇతర పార్టీల ఉద్యమంతో సాధించిన జనగాం జిల్లాను ఎట్టి పరిస్థితుల్లో మార్చడం జరగదని, ప్రజలు నిశ్చింతగా ఉండాలని కోరుతున్నాన్నారు. జనగామ జిల్లా ప్రజలకు జనగామ జిల్లా గానే ఉంటుంది ముఖ్యమంత్రి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.. రాజకీయ లబ్ధి కొరకు తప్పుడు ప్రచారాన్ని ఎమ్మెల్యే మనుకోవాలని ఎ సందర్భంగా హితావు పలికారు.

# వేగాన్ని తగ్గించి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి: సీఐ బాలస్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) జనవరి 13 ( ప్రభాత ఉదయం)




వాహనదారులు వేగాన్ని తగ్గించి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాలస్వామి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి కమిషనరేట్ ఆదేశానుసారము పది రోజులపాటు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో రోడ్ భద్రత వారోత్సవాలలో భాగంగా వాహనదారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర రోడ్ల భద్రత వారోత్సవాల త్సవాలలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ వాహనదారులందరూ వేగాన్ని తగ్గించి సురక్షితంగా గమ్యాన్ని చేరాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శశిధర్ రెడ్డి ఆదేశాను సారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని బస్టాండ్ సెంటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. పలువురు బస్సు డ్రైవర్లు ఆటో బైక్ రైడర్లకు రోడ్ భద్రతపై శిక్షణాత్మక అవగాహన కల్పించామని తెలిపారు. రోడ్ భద్రత అనేది కేవలం వాహన నిబంధనల తోనే కాకుండా డ్రైవర్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో ముడిపడి ఉందన్నారు. ముఖ్యంగా బస్సులు నడిపే డ్రైవర్లు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండటం అవసరమని పేర్కొన్నారు. అతివేగం నివారించాలి, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పనిసరిగా పాటించాలి, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని హెల్మెట్ విధిగా ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. కంటి చూపు లోపాలు, రక్తపోటు, షుగర్ వంటి సమస్యలు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారుఅందుకే డ్రైవర్లు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఘట్కేసర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వై.రవీందర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో మానవ తప్పిదాలే ప్రధాన కారణమని అన్నారు. అందులో డ్రైవర్ల ఆరోగ్య సమస్యలు కూడా ముఖ్యమైన అంశమన్నారు. రోడ్ భద్రత వారోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డాక్టర్ క్రైమ్ సిఐ శ్రీనివాస్ సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ మహేందర్, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సీతారాం పోలీస్ సిబ్బంది జేపీసీ మారం లక్ష్మిరెడ్డి, అల్లు కమలాకర్, బచ్చు నరేష్ గుప్తా, పల్లె విజయ్ గౌడ్, సాల్మన్ రాజు,ఖలీల్ మహమ్మద్, రఫీ దిన్ ఆటో డ్రైవర్లు బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన మండల నాయకులు



గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి13(ప్రభాత ఉదయం)

గట్టు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ శేఖర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం గట్టు మండల నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. నూతన ఎస్ఐకు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐ ని కలిసి వారిలో గట్టు గ్రామపంచాయతీ సభ్యుల గాజుల సంతోష్, రంగస్వామి, సోంపురం తిమ్మప్ప, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గద్దగుండు బజారి, నాయకులు గోరంట్ల గోవిందు, గద్ద గుండు గోవిందు, వడ్డె వీరన్న, కురువ తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగింత: మల్దకల్ ఎస్.ఐ. శ్రీహరి

మల్దకల్,జనవరి13(ప్రభాత ఉదయం)

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను (సి ఈ ఐ ఆర్ ) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు మల్దకల్ ఎస్సై శ్రీహరి తెలిపారు. బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరీకి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు.



# పశుసంపదతో రైతు ఆర్థిక పురోభివృద్ధి

## డాక్టర్ శివానంద స్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 13(ప్రభాత ఉదయం)

వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో పశుగణాభివృధి సంస్థ, జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధి వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా జిల్లా అధికారి డాక్టర్ శివానంద స్వామి మాట్లాడుతూ.. పశుసంపద వల్ల రైతుల ఆర్థిక స్థితి మెరుగవుతుంద ని, చూడి కట్టని పశువులకు సకాలంలో ఎదకు రాని పశువులకు సరైన వైద్యం అందించాలని రైతులకు సూచిం చారు. పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తు న్నామని వివరించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ పాల దిగుబడి పెంపునకు పాడి రైతులు నిత్యం సరైన పోషణ అం దించాలని సూచించారు. సరిపడా పచ్చిమేత, ధాన్యపు జాతి జొన్న, మొక్కజొన్న గడ్డి రకాలు, కాయ జాతి అలసందలు, బలమైన దినుసులతో సమీకృత దాణ, లవణ మిశ్రమాన్ని తయారు చేసి పశువులకు అందించాలన్నారు. చూడి పశువులకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయిం చాలన్నారు. ఇ




శిబిరంలో భాగంగా 20 ఆవులు, 15 గేదెలకు గర్భకోశ పరీక్షలు, 15 పశు వులకు సాధారణ చికిత్సలు నిర్వహించి, మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ ఏడి యు ఆర్ రమేష్, డాక్టర్.వెంకట్రాజు, డాక్టర్.ప్రియాంక, డాక్టర్ నవీన్ చంద్ర. డాక్టర్.ఆర్పిత, డాక్టర్ యామిని, డాక్టర్ ప్రియాంక. డాక్టర్.ఉష, తదితరులు పాల్గొన్నారు. మరియు గ్రామ సర్పంచ్ శారదమ్మ , ఉపసర్పంచ్ మురళి. తిమ్మారెడ్డి. గోపాలమిత్రులు గోపాల్ రెడ్డి.వెంకటేష్.అలీ. గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణ మాదిగ సంక్షేమానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి: గడ్డ యాదయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాగారం డివిజన్ ) జనవరి 13 ( ప్రభాత ఉదయం)

తెలంగాణ మాదిగ సంక్షేమానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ అన్నారు. మంగళవారం తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ చేతుల మీదుగా నాగారం డివిజన్ ఎస్సీ కాలనీకి వాసులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా అయ్యగాళ్ళ వీరస్వామికి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గడ్డ యాదయ్య మాదిగ మాట్లాడుతూ తెలంగాణ మాదిగ సంక్షేమం కోసం పాటుపడాలని అన్నారు. నూతన జిల్లా అధ్యక్షునిగా నియమితులైన అయ్యగార్ల వీరస్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగ సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు. మాదిగల సమగ్ర అభివృద్ధికి రక్షణ కొరకు తమ సమయాన్ని కేటాయించి సేవ చేస్తానని చెప్పారు. మాదిగల చైతన్యం చేస్తూనే రాజకీయ రంగాల్లో రాణించేలా తన వంతు కృషి అన్నారు . తనపై నమ్మకం ఉంచి తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డ యాదయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# సామాజిక సేవతోనే డాక్టరేట్ వరించింది

కొడపాక మహేందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (నాగారం డివిజన్) జనవరి 13 (ప్రభాత ఉదయం)

ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని యువ డాక్టరేట్ కొడపాక మహేందర్ అన్నారు. మంగళవారం హర్యానా రాష్ట్రంలో మ్యాజిక్ అండ్ ఆర్టు యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్ ను జనగామ జిల్లా, మండలం జనగామ పెద్ద రామంచర్ల గ్రామానికి చెందిన కొడెపాక మహేందర్ చేసిన సామాజిక సేవకు తగిన గుర్తింపుతోనే డాక్టరేట్ వరించింది. మ్యాజిక్ ఆర్ట్ యూనివర్సిటీ హర్యానా వారిచే డాక్టరేట్ పొందిన జనగామ జిల్లా జనగామ మండలం పెద్దరామంచర్ల గ్రామానికి చెందిన జర్నలిస్ట్ సామాజిక సేవలో కొడెపాక మహేందర్ కు డాక్టరేట్ వరించింది. శనివారం హర్యానా రాష్ట్రంలోని మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ లో జరిగిన డాక్టరేట్ అవార్డు పంపిణీ కార్యక్రమంలో అనేక రాష్ట్రాల నుండి డాక్టరేటు పట్టాను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి నలుగురురికి మాత్రమే డాక్టరేట్ లభించింది. జనగామ జిల్లాలోని పెద్ద రామంచర్ల కు చెందిన కొడపాక మహేందర్ ఒకరు జర్నలిజం తో పాటు సామాజిక సేవ లో డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కొడపాక మహేందర్ మాట్లాడుతూ జర్నలిజంతో పాటు సామాజిక సేవలో ఇంత గొప్ప గౌరవం దక్కడం ఎంతో గర్వకారణం అని, ఇది మా గ్రామ ప్రజలకు అంకితమని ఆయన తెలిపారు.



# గృహజ్యోతి పథకంతో ప్రజలకు ఎంతో మేలు

## తూర్పుతండా గ్రామ సర్పంచ్ కే.జ్యోతి

కేటిదొడ్డి, జనవరి 13 (ప్రభాత ఉదయం)

ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత విద్యుత్ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరం అని తూర్పుతండా గ్రామ సర్పంచ్ కే. జ్యోతి తెలిపారు. గ్రామంలో ఆమె ఉచిత విద్యుత్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉచిత విద్యుత్ వాళ్ళ ప్రజలకు నెల నెల కి కొంత డబ్బులు ఆదా అవుతున్నాయని డబ్బులను పిల్లల చదువులకు ఇతర మంచి పనులకు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బాసు నాయక్, గోవింద్ భాయ్, వెంకటేష్ నాయక్, లైన్మెన్ ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ఉద్యమం జరుగుతున్నప్పుడు

# పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎక్కడ ఉన్నారు?

**ఉద్యమంలో పాల్గొన్న ఒక్క ఫోటో అయినా ఉందా?**

**జనగామ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అవకాశవాద రాజకీయాలతో కాదు: డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్**



మాట్లాడుతున్న ధన్వంతి లకావత్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 13 (ప్రభాత ఉదయం):

పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ జిల్లా పునర్విభజన గురించి చేసిన అర్ధరహిత వ్యాఖ్యల పై మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ మాట్లాడుతూ,జనగామ జిల్లా మారుతుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడా, ఎప్పుడూ మాట్లాడలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ అబద్ధపు మాటలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం భయంతో చేసిన తప్పుడు రాజకీయానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. వాస్తవాలు లేనప్పుడు అబద్ధాలే ఆయుధంగా మారతాయని, అలాంటి రాజకీయాలను జనగామ ప్రజలు పూర్తిగా తిరస్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఉద్యమాలపై మాట్లాడే నైతిక హక్కు ఉద్యమంలో పాల్గొన్నవారికే ఉంటుందో ఉద్యమానికి దూరంగా ఉన్నవారికి కాదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డెక్కి పోరాటం చేసిన రోజుల్లో, పల్లా రాజేశ్వర్ రెడ్డి అధికార గదుల్లో సౌకర్యంగా కూర్చున్నారని, జిల్లా ఏర్పాటుకు పోరాడిన కాంగ్రెస్ నాయకుల రక్తం, చెమటతోనే జనగామ జిల్లా సాధ్యమైందని,కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న రోజుల్లో కూడా జనగామ జిల్లా గురించి ఒక్క మాట కూడా మాట్లాడని వ్యక్తి ఈరోజు జనగామ జిల్లా పైన కపట ప్రేమ నటిస్తున్నారని,ఎంఎల్సీగా ఉన్నంతకాలం పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ జిల్లాకు ఒక్క రూపాయి నిధి కూడా తీసుకురాలేదని తీవ్రంగా విమర్శించారు.కడియం శ్రీహరి ప్రతి గ్రామానికి, అన్ని రంగాలకు నిధులు మంజూరి చేయించారని.జనగామ, స్టేషన్ ఘనపూర్ ప్రజలకు ఎవరు ఉద్యమకారులు, ఎవరు అవకాశవాదులు అనేది బాగా తెలుసని, కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి ప్రజల గడప వరకు చేరిందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మాటలకు కాదు, పనిచేసిన వారికి తీర్పు ఇస్తారన్నారు.జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జిల్లా అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని స్పష్టంగా తెలిపారు. రానున్న జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని ఘనవిజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ గారు మాట్లాడుతూ,జనగామ జిల్లా ఉద్యమాన్ని మొదలుపెట్టింది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని, జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు.జనగామ జిల్లా ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకులంతా కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి దగ్గరికి వెళ్తే ఏవిధంగా ప్రవర్తించారు అనేది ఆయన మర్చిపోయిన కూడా ఉద్యమ నాయకులెవరూ మర్చిపోలేదు. కాంగ్రెస్ పార్టీ హయం లో జనగామ జిల్లా మరింత బలపడుతుంది అని ధీమా వ్యక్తం చేశారు.జనగామ జిల్లా గురించి కాంగ్రెస్ నాయకులే ఎక్కువ పోరాటం చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోటీపీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు , డీసీసీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ మార్కెట్ ఛైర్మెన్ ఎర్రమల్ల సుధాకర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, వైస్ ప్రెసిడెంట్ మున్నీ బేగం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాఫర్ షరీఫ్, కిసాన్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి,వంగాల మల్లారెడ్డి , ఆలేటి సిద్ది రాములు, కొత్త కరుణాకర్ రెడ్డి, ఉడత రవి, జిల్లెల్ల సిద్ధారెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్ గాదేపాక రామ చందర్, జక్కుల వేణు, బోట్ల శ్రీనివాస్, బీసీ సెల్ టౌన్ అధ్యక్షుడు పిట్టల సతీష్, చింతకింది మల్లేష్,ఏఎంసి డైరెక్టర్ బోట్ల నర్సింగరావు, జనగామ పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు పిట్టల సతీష్, మైనార్టీ సెల్ జనగామ పట్టణ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, చింతకింది మల్లేష్, కోటా నాయక్, బడికె కిష్టస్వామి, అండాలు, కమాలుద్దిన్, సంజీవ రెడ్డి, నోముల రాజు, కర్రె రాజశేఖర్, బండారు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నూతన డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌కు గుబ్బంపల్లీ శామల్ రాజ్ సన్మానం

రాజేంద్రనగర్,జనవరి13(ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ డీసీపీగా ఎస్.శ్రీనివాస్ నూతనంగా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బహుజన ముక్తి పార్టీ ప్రధాన కార్యదర్శి గుబ్బంపల్లీ శామల్ రాజ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఆయన సారధ్యంలో స్థానికంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగదని ఆశాభావం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీసీపీ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి శాలువాతో సన్మానించి పలు సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం శామల్ రాజ్ మాట్లాడుతూ..సామాన్యుడు నిర్భయంగా,కంటినిండా కునుకు తీయాలంటే అది పోలీసువారి వల్లనే సాధ్యమవుతుందన్నారు. రౌడీలు,గుండాలు,అక్రమార్కులు,దోపిడీదారుల భారీ నుంచి ప్రజలను కాపాడేది పోలీసులే అని,అలాంటి ఉత్తమ,బాధ్యతాయుతమైన పోలీసు ఉన్నతాధికారిగా శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సమాజంలో మహిళలపై అత్యచారాలు,హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు.ముక్కు పచ్చలారని చిన్నారులను కూడా అత్యాచారాలు చేసి హత్యలు చేస్తున్న ఘోరాలు చూస్తున్నామని,అలాంటి మానవ మానవ మృగాల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరినట్లు వివరించారు.




# అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేయాలి

**గ్రామ పంచాయతీల కార్యదర్శులతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకం**



శంషాబాద్,జనవరి13(ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామాల అభివృద్ధికి సహకరించడం జరుగుతుందని,ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల కార్యదర్శులు పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి,ప్రజలకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో అందరూ దృష్టి పెట్టాలని వివరించారు.పంచాయతీ కార్యదర్శులు అంకితభావంతో పనిచేయాలని వ్యాఖ్యానించారు.మంగళవారం రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శంషాబాద్ మండలానికి చెందిన 21గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని,ప్రతిరోజూ గ్రామాల్లో పర్యటించి కనీస సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గ్రామాల్లోని రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,వీధి దీపాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని,ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామాల్లోని నర్సరీల నిర్వహణ,మొక్కల పెంపకం,భూగర్భ జలాల పెంపునకు దోహదపడే ఇంకుడు గుంతల నిర్మాణం గురించి ఆరా తీసి,వాటి పురోగతిపై దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ పథకాలు,సేవలు నేరుగా ప్రజలకు అందేలా చూడటంలో కార్యదర్శులు వారధిలా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో శంషాబాద్ ఎంపీడీవో ముని,ఎంపీఓ రమేష్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



పోస్టల్ విడుదల చేస్తున్న ఆరెకటికల సంఘం ప్రతినిధులు

# ఆరెకటికలు సంఘటితం కావాలి

రాజేంద్రనగర్,జనవరి13 (ప్రభాత ఉదయం)

అనంతపూర్ జిల్లా గుత్తి పట్టణంలో వెలసిన ఆరెకటికల కులదైవాలైన శ్రీసునామ జకినీమాత,శ్రీ మల్యామ జకినీ మాత అమ్మవార్ల జాతర 23వ వార్షికోత్సవ కరపత్రాన్ని మంగళవారం గణేష్ నగర్‌లో ఆసంఘం నాయకులు ఆవిష్కరించారు. జనవరి 29,30తేదీలలో జరిగే జాతరకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల నుంచి ఆరె కటికల తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మురరికార్ ప్రశాంత్,డాక్టర్ అండేకార్ శ్రీనివాస్,డాక్టర్ మల్లెకిడికార్ మురళి, నడికుడేకార్ రాజేంద్రప్రసాద్,హరీష్ నాగేశ్వరావు,శంకర్ బాబులాల్,హిరేకార్ నాగేశ్వర్ రావు,వాన్ కార్ బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.



# సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలి

**ఆరె కటిక సంఘం మురరికార్ ప్రశాంత్**

రాజేంద్రనగర్,జనవరి13 (ప్రభాత ఉదయం)

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అఖిల భారత ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గణేష్ నగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో యువతులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగవల్లులు వేశారు. పోటీలలో విజయం సాధించిన వారికి మెమొటోలు, సర్టిఫికెట్లు బహుమతులుగా అందజేశారు.టింగ్లికార్ లహరిక ,హిరేకార్ సంజన,టింగ్లికార్ శరణ్య,మల్తుంకార్ విష్ణుప్రియ,హిరేకార్ లోకేశ్వరి,హిరేకార్ వర్శిత,హిరేకాదు భవ్యశ్రీ,లు బహుమతులు పొందారు.కార్యక్రమంలో మురరికార్ ప్రశాంత్,డాక్టర్ అండేకార్ శ్రీనివాస్,డాక్టర్ మల్లెకిడికార్ మురళి,నడికుడేకార్ రాజేంద్రప్రసాద్, హరీష్ నాగేశ్వరావు,శంకర్ బాబులాల్,హిరేకార్ నాగేశ్వర్ రావు,వాన్ కార్ బాబులాల్,తదితరులు పాల్గొన్నారు.



# బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి13(ప్రభాత ఉదయం)

భార్య కాపురానికి రావటం లేదని మనస్తాపం చెందిన భర్త బ్లేడుతో గొంతుకోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా లో చోటుచేసుకుంది. గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ రెండవ ఎస్సై సతీష్ రెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గద్వాల పట్టణం వడ్డేవీదికి చెందిన రాధ వివాహం రాయచూర్ జిల్లాకు చెందిన వడ్డే రాజుతో అయిదేండ్ల క్రితం జరిగింది. వీరికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా వడ్డే రాజు మద్యానికి బానిసకవడంతో భార్యభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. 6 నెలల కిందట భార్య రాధ భర్తతో గొడవ పడి పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వచ్చింది. మద్యానికి బానిసైన వడ్డే రాజు తరుచు గద్వాలలోని భార్య ఇంటికి వెళ్లి కొట్లాడేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం గద్వాలలోని భార్య ఇంటి ముందు వడ్డేరాజు బ్లేడుతో గొంతు కోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడాడు. దాంతో తీవ్ర రక్తస్రావం కాగా స్థానికులు గాయపడిన వడ్డే రాజును గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వడ్డే రాజుకు వైద్యులు చికిత్స అందించారు. ప్రస్తుతం వడ్డేరాజు పరిస్థితి నిలకడగా ఉందని, మెరుగైన వైద్యం కోసం కర్నూల్ కు తరలిస్తున్నట్లు ఆర్ఎంఓ మాలకొండయ్య, డాక్టర్ భావన తెలిపారు. ఈ సంఘటనపై గద్వాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608